

వేదికపై అశోక్, అదితి, కలిశెట్టితో లోకేశ్



- తోటపల్లికి నిధులేవీ?
- ఎయిర్‌పోర్టుకు మళ్లీ శంకుస్థాపన తప్ప ఏం చేశారు?
- ల్యాండ్ టైటిల్ యాక్టు వల్ల నష్టమే
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్



టీడీపీ, బీజేపీ, జనసేన జెండాలతో ఓ అభిమాని



జై టీడీపీ అంటూ ప్లకార్డును ప్రదర్శిస్తున్న యువతి

బొత్స కుటుంబం దోచేస్తోంది

యువతతో ముఖాముఖి

7లో

విజయనగరం(ఆంధ్రజ్యోతి)/ విజయనగరం రూరల్, మే 7: విజయనగరం జిల్లాను మంత్రి బొత్స సత్యనారాయణ, తమ్ముడు అప్పలనర్సయ్య, బంధువులైన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జడ్పీ ఛైర్మన్ చిన్నశ్రీను, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌లు కలిసి దోచుకుంటున్నారని, ల్యాండ్, శాండ్, మైన్స్ ఇలా అన్నింటిపైనా వారి ప్రభావం ఉందని, రానున్న ఎన్నికల్లో మరోసారి వారికి అవకాశం ఇస్తే ఇక జిల్లాలో ఏమి మిగలదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరంలోని అయోధ్యమైదానంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన యువగళం ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. తోటపల్లి ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.774 కోట్లు కేటాయించామని, ఈ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని కూడా విస్మరించారన్నారు. ఐదేళ్ల కాలంలో ఉత్తరాంధ్ర మరింత వెనుకబడిందని, మంత్రి బొత్స సత్యనారాయణ, వారి కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, సెంచూరియన్ యూనివర్సిటీకి స్థలం సేకరించింది టీడీపీ అని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం వస్తే ఐటీ ఉద్యోగాలకు ఉత్తరాంధ్రను హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఆ బాధ్యతను తాను తీసుకుంటానని ప్రకటించారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనేనన్నారు. గోస్తని, చంపావతి నది నుంచి విజయనగరానికి తాగునీరు ఇచ్చే ఆలోచన టీడీపీ హయాంలోనిదేనన్నారు. విజయనగరంలో ఫ్లై ఓవర్, మహారాజా ఆసుపత్రిని 300 పడకలకు విస్తరించామని, నగరంలో వున్న పేదలకు పెద్ద ఎత్తున టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న విజయనగరం నియోజకవర్గ అభ్యర్థిగా అదితి గజపతిరాజు, ఎంపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడులను గెలిపించాలన్నారు. నీతి నిజాయితీలకు మారుపేరు అయిన అశోక్‌గజపతిరాజు గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రిగా ఎన్నో పదవులు నిర్వహించారని, అయినా ఆయన ఏ నాడూ గర్వపడలేదని, ప్రజాసేవే లక్ష్యంగా నిరాడంబరంగా ముందుకు సాగారన్నారు. అనంతరం లోకేశ్‌ను టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాగార్జున శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, అదితి గజపతిరాజు, టీడీపీ నాయకులు అవనాపు విజయ్, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, పి.రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో ఇళ్లను వదిలేశారు

- కానరాని రోడ్లు.. విద్యుత్.. తాగునీరు
- దయనీయంగా గృహాల సముదాయం
- కొన్నిచోట్ల సగంలో ఆగిన నిర్మాణాలు
- తుప్పు పట్టిన ముడి సరుకు
- పంపిణీ చేసినవి 3776... నివాసం 150 కుటుంబాలే
- ఓట్ల రాజకీయం కోసం అరకొర వసతులతో ఇళ్ల పంపిణీ

వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన టిడ్కో(టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్) ఇళ్లను ఈ ప్రభుత్వం వదిలేసింది. స్థల సేకరణ, లబ్ధిదారుల ఎంపిక, కేంద్రం అనుమతులు, మౌలిక వసతుల ప్రణాళికను టీడీపీ ప్రభుత్వమే పూర్తిచేసి పనులు చేపట్టి సగానికి పైగా నిర్మించేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చి ఈ ఐదేళ్లలో ఆ కాస్త పనులను పూర్తిచేయలేకపోయింది. అరకొరగా పనులు చేసి మౌలిక సదుపాయాలేవీ కల్పించకుండా వదిలేసి.. ఎన్నికల ముందు డ్రామా ఆడింది. లబ్ధిదారుల జాబితా మార్చేసి టిడ్కో ఇళ్లు ఇచ్చినట్టుగా నేడు ప్రకటిస్తోంది. పేదలకు గేటెడ్ కమ్యూనిటీ తరహాలో అపార్ట్‌మెంట్లను కట్టి ఇవ్వాలనేది నాటి టీడీపీ ప్రభుత్వ సంకల్పం. ఇది నచ్చని వైసీపీ ప్రభుత్వం కళ్ల ముందే ఆ ఇళ్లు పాడవుతున్నా.. తలుపులు, కిటికీలు చెదపడుతున్నా.. నిర్మాణ సామగ్రి దొంగల పాలవుతున్నా పట్టించుకోలేదు. ఫలితంగా నేడు ఆ ఇళ్లు దయనీయంగా కనిపిస్తున్నాయి. రోడ్లు, విద్యుత్, తాగునీరు ఏవీ కల్పించలేదు.

(విజయనగరం- ఆంధ్రజ్యోతి)

టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం ఎన్నికల రాజకీయం కోసం వాడుకుంటోంది. తామే పంపిణీ చేసినట్లు ప్రచారం చేసుకుంటోంది. అలాగని మౌలిక సదుపాయాలైనా కల్పించిందా అంటే అదీ లేదు. దారుణమైన పరిస్థితుల మధ్య అతి కొద్దిమంది మాత్రమే ఆ ఇళ్లలో ఉంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో ఇళ్లను మంజూరు చేయడం.. కొన్ని బ్లాకుల నిర్మాణాలు పూర్తిచేయడం.. లబ్ధిదార్ల జాబితాను రూపొందించడం జరిగింది. అంతలో ఎన్నికలు వచ్చేశాయి. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాల్సిన వైసీపీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా కొన్నాళ్ల పాటు విడిచి పెట్టేసింది. ఇంకొన్నాళ్లు రివర్స్ టెండర్ల పేరుతో కాలయాపన చేసింది. ఆ తరువాత నిర్మాణాలు చేపట్టినా నత్తనడకన కొనసాగించింది. ఫలితంగా మళ్లీ ఎన్నికలు వచ్చేశాయి. దీనిని గుర్తించిన జగన్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించకుండానే ఇళ్లను అందించే కార్యక్రమానికి ఉపక్రమించింది. కొత్తగా లబ్ధిదార్ల జాబితాను తయారు చేసి ఓట్లను గుంజుకునే విధంగా ఇళ్ల పంపిణీకి తెరలేసింది.

- విజయనగరం కార్పొరేషన్ పేదలకు జీ ప్లస్ త్రీ విధానంలో నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద చేపట్టిన ఇళ్లను ఎన్నికల షెడ్యూల్‌కు నెల రోజుల ముందు పంపిణీ చేశారు.

అక్కడి పరిస్థితి చూస్తే చాలా దయనీయం. రోడ్లు లేవు. తాగునీరు సరఫరా లేదు. కరెంటు కనెక్షన్ ఇవ్వలేదు. ఇక్కడ 4,368 ఇళ్లను మంజూరు చేశారు. టీడీపీ హయాంలోనే చాలా వరకు నిర్మాణాలు పూర్తి చేశారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన ఇళ్ల నిర్మాణాలను చేపట్టకుండా తీవ్ర జాప్యం చేసింది. లబ్ధిదార్ల జాబితాను సైతం రద్దు చేసి వారికి నచ్చిన పేర్లతో మళ్లీ జాబితా తయారు చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు 2,656 మందికి ఇళ్లను అప్పగించారు. ఇంకా 596 ఇళ్లకు పైగా నిర్మాణ దశలోనే ఉన్నాయి.

బొబ్బిలిలో 90 ఇళ్లే..

బొబ్బిలి మున్సిపాలిటీలో 1680 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇందులో 90 ఇళ్లను మాత్రమే పూర్తి చేశారు. ఎన్నికలకు ముందు అక్కడి వైసీపీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు లబ్ధిదార్లకు అందించేందుకు మున్సిపాలిటీలో సమావేశం ఏర్పాటు చేశారు అయితే లబ్ధిదార్లు తీసుకునేందుకు అంగీకరించలేదు.

నెల్లిమర్లలో యథాతథం

నెల్లిమర్లలో చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణం యథాతథంగా నిలిచిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క అడుగూ పడలేదు. మంజూరైన వారికి నేటికీ ఇళ్లు దక్కలేదు. మధ్యలో ఇళ్లు రద్దు చేసిన వారికి డిపాజిట్ వాపస్ చేయలేదు. మొదట్లో అప్పు చేసి డిపాజిట్ చేసిన పేదలంతా తీవ్ర నిరాశలో ఉన్నారు. ఆరేళ్ల కిందట నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలేయడంతో ఇళ్లు పాడవుతున్నాయి.

రాజాంలో పాడవుతున్న ఇళ్లు

రాజాం మున్సిపాలిటీ పేదల కోసం సమీప కంచరాం గ్రామం వద్ద 1104 టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టారు. 300, 365, 430 చదరపు గజాల విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించి అందజేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ 300 చదరపు గజాల ఇళ్ల వరకు పూర్తిచేశారు. మిగిలిన వాటికి పునాదులు, పిల్లర్ల వరకు నిర్మించాడు. కొన్ని ఇళ్లకు శ్లాబ్‌లు వేయడానికి సామగ్రి తెప్పించాడు. అంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారిపోవడంతో టిడ్కో గృహాల గతి కూడా మారిపోయింది.

హోం ఓటింగ్ ప్రారంభం

కలెక్టరేట్, మే 7: జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. 85 ఏళ్ల పైబడిన వయో వృద్ధులు, 40 శాతం దివ్యాంగత్వం పైబడిన వివిధ ప్రతిభావంతులకు ఇంటివద్దే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ఈ ఏడాది కల్పించిన విషయం తెలిసిందే. ఇందుకోసం 86 మంది దివ్యాంగులు, 156 మంది వయో వృద్ధులు దరఖాస్తు చేసుకున్నారు. వారి ఇళ్లకు ఎన్నికల అధికారులు వెళ్లి ఓటు వేయిస్తున్నారు. జిల్లా అంతటా ఈ ప్రక్రియ జరుగుతోంది. కాగా పోలింగ్ రోజున కూడా ప్రత్యేక సౌకర్యాలతో వృద్ధులు, దివ్యాంగులను బూత్ వద్దకు తీసుకెళ్తారు. వీల్ ఛైర్, వాహన సౌకర్యం కల్పిస్తారు.



విజయనగరం: ఇంట్లో ఓటేస్తున్న వృద్ధురాలు

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.3

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల్లోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. విజయనగరం				
2. ఎస్. కోట				
3. గజపతినగరం				
4. నెల్లిమర్ల				
5. చీపురుపల్లి				
6. రాజాం				
7. బొబ్బిలి				
8. సాలూరు				
9. పార్వతీపురం				
10. కురుపాం				
11. పాలకొండ				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : ఎచ్చెర్ల గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా., ఆంధ్రప్రదేశ్., పిన్: 532410

షరతులు వర్తిస్తాయి

పీపుల్స్ మేనిఫెస్టో

మహిళలకు ప్రాధాన్యం ఉండాలి



సాలూరు రూరల్: అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఉండాలి. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగేలా ప్రభుత్వ విధానం ఉండాలి. పని ప్రదేశాల్లో మహిళలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఉపాధి అవకాశాలు పెంచడానికి మహిళలకు పెద్ద ఎత్తున రుణ సౌకర్యాలు కల్పించాలి. చిన్నతరహా పరిశ్రమలను మహిళలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. దీని వల్ల మరికొందరు మహిళలకు ఉపాధి దొరుకుతుంది. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- డి.రాజేశ్వరి, సాలూరు

మాకు తెచ్చివ్వండంతే..

- మందుబాబుల డిమాండ్
- మద్యం సమకూర్చలేక నాయకుల అవస్థలు
- అధికారుల దాడులతో హడలుతున్న వైనం

జామి: ఓటర్లను కాపాడుకునేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ ఎన్నికల్లో ధన ప్రవాహంతో పాటు మద్య ప్రవాహమూ అధికంగా ఉంది. దీంతో మందు బాబులకు వారు కోరినంత మద్యం ఇవ్వలేక నేతలు అవస్థలు పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి మద్యం షాపుల్లో అమ్మకాలపై నియంత్రణ విధించారు. ఒక వ్యక్తికి ఒకే సీసా వంటి విధానంతో మద్యం ప్రవాహానికి అడ్డుకట్ట పడింది. దీంతో మందుబాబులు తాము కోరిన సమయానికి మందు అందకపోతే నాయకులను నిందిస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో నాయకులు తప్పనిసరై ఆ నిందలు భరించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఎన్నికల ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు అమ్మకాలపై గట్టి నిఘా పెట్టడంతో మద్యం దుకాణం నుంచి పరిమితికి మించి సీసాలు వెళితే వారికి సమచారం అందిపోవడం... వెంటనే రంగంలోకి దిగిపోతుండడం.. స్వాధీనం చేసుకుంటుండడంతో మందుబాబులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నాయకులు వారి చేతికి డబ్బులిచ్చి.. కొనుక్కోవాలని సూచించినా మందు బాబులు ససేమిరా అంటున్నారు. నేరుగా మద్యం అందించేలా చూడాలని కోరుతున్నారు. నాయకులదీ అదే సమస్య. డబ్బులు ఎలాగోలా సర్దొచ్చు. వారు కోరినంత మద్యం ఎలా అందించాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

నచ్చినోడికి మూడు.. నచ్చకపోతే స్టాక్ లేదు




శృంగవరపుకోట రూరల్: 'వడ్డించే వాడు మనవాడైతే' అన్న చందంగా ఉంది ధర్మవరం ప్రభుత్వ మద్యం దుకాణం సిబ్బంది తీరు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల అందులో పనిచేసే ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం అక్కడి యువకులు మాట్లాడుతూ ఈ మద్యం దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తి తనకు నచ్చినవారు వస్తే మూడు చొప్పున మద్యం సీసాలు ఇస్తున్నాడని... ఎవరైనా ప్రశ్నిస్తే 'నీకు అమ్మను పో' అంటున్నాడని వాపోయారు. తనకు నచ్చకపోతే స్టాక్ లేదని చెబుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒకరికి ఒక సీసా ఇవ్వాల్సి ఉన్నా...కొందరికి అధికంగా ఇస్తున్నారని తెలిపారు. బెల్ట్ దుకాణాలకు ఇక్కడి నుంచే మద్యం వెళ్తుందని తెలిపారు. సంబంధిత అధికారులు నిఘా పెడితే వీరు దొరుకుతారని తెలిపారు. ఈ విషయమై ఎక్సైజ్ సీఐ మురళిని వివరణ కోరగా... వెంటనే సిబ్బందిని పంపించి విచారణ చేపడతామని తెలిపారు. తప్పు అని తేలితే చర్యలు తప్పవన్నారు.

ఎక్కడున్నారో వెతకండి

- గ్రామాల్లోని లేని ఓటర్ల కోసం వెదుకులాట
- ఓటర్ల జాబితాలను జల్లెడ పడుతున్న నాయకులు
- ఎన్నికల వేళ వలస ఓటర్లపై పార్టీల దృష్టి
- రప్పించేందుకు ముమ్మరంగా సన్నాహాలు

(చీపురుపల్లి)

ఎన్నికలకు ముహూర్తం ముంచుకొస్తుండడంతో రాజకీయ పార్టీల నాయకులు వలస ఓటర్లపై దృష్టి పెట్టారు. ఒక వైపు ప్రచారం.. మరో వైపు చాటుమాటు 'పంపిణీ' కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. ఇంకోవైపు వలస ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నియోజకవర్గాల్లో తమ పనులకు ఎటువంటి భంగం కలగకుండా వలసదారులను గ్రామాల్లోకి రప్పించే బాధ్యతను వేరే బృందాలకు అప్పగిస్తున్నారు. వార్డులు, గ్రామాల్లో ఓటర్లందరితో ముఖ పరిచయాలున్న కొంతమందికి ఈ బాధ్యతను అప్పగిస్తున్నారు. దీంతో వారంతా ఓటర్ల జాబితాలను పక్కన పెట్టుకొని గ్రామాల్లో ఉన్న వారెవరో... లేని వారెవరో జాబితాలను జల్లెడ పడుతున్నారు. చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో 2,05,484 మంది ఓటర్లు నమోదై ఉన్నారు. వర్షాధారమైన ఈ ప్రాంతం నుంచి ఏటా మెరుగైన ఉపాధి కోసం చాలా మంది వలసలు వెళ్తుంటారు. ఈ క్రమంలో చీపురుపల్లి, గరివిడి మండలాల నుంచి విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో చాలా కుటుంబాలు పని చేస్తున్నాయి. ఈ ప్రాంతంలోని సుమారు అన్ని గ్రామాల నుంచి వలసలు సర్వ సాధారణం. సుమారు 10 నుంచి 20 శాతం ఓటర్లు బయట ప్రాంతాల్లోనే నివసిస్తుంటారు. ఈ నేపథ్యంలో వలస ఓటర్లను రప్పించడం కోసం నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో వలస ఓటర్లను గుర్తించి.. వారిని రప్పించడం కోసం నాయకులు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో తలమునకలయ్యారు. ఫోన్ల ద్వారా రప్పించడానికి అవకాశం ఉన్న వారికి ఇప్పటికే ఫోన్‌లు చేయగా... మరికొంత మంది కోసం తమ మనుషులను పంపే పనిలో నాయకులు నిమగ్నమయ్యారు. ఎన్నికల రోజు దగ్గర పడుతుండడంతో నాయకులంతా వలస ఓటర్లను రప్పించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.



ఆమెదే పైచేయి





- పార్వతీపురం మన్యం జిల్లాలో మహిళా ఓటర్లే అధికం
- ప్రతి నియోజకవర్గంలోనూ వారే ఎక్కువ
- జిల్లాలో మొత్తం ఓటర్లు 7,85,675 మంది
- పురుషులు 3,84,712 మంది
- మహిళలు 4,00,891 మంది.. ఇతరులు 72

(పార్వతీపురం-ఆంధ్రజ్యోతి)/ సాలూరు రూరల్

సార్వత్రిక ఎన్నికల పోరు రసవత్తర ఘట్టానికి చేరుకుంది. మండే ఎండలను లెక్క చేయకుండా అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక పార్వతీపురం మన్యం జిల్లాలో మహిళా ఓటర్లు కరుణిస్తేనే విజయం వరించే అవకాశాలు అధికం. జిల్లాలో మొత్తం ఓటర్ల 7,85,675 మంది ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు. ఇందులో పురుషులు 3,84,712 మంది, మహిళలు 4,00,891 మంది, ఇతరులు 72 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే.. పాలకొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1,95,673 మంది. వీరిలో పురుష ఓటర్లు 95,601 మంది కాగా మహిళా ఓటర్లు 1,00,057, ఇతరులు 15 మంది ఉన్నారు. కురుపాం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 1,94,616 ఉండగా.. పురుష ఓటర్లు 94,805 మంది, మహిళా ఓటర్లు 99,769 మంది, ఇతరులు 42 మంది ఉన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో మొత్తం 1,90,512 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 94,173, మహిళా ఓటర్లు 96,328 మంది, ఇతరులు 11 మంది ఉన్నారు. సాలూరు నియోజకవర్గం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,04,874 మంది. ఇందులో పురుషులు 1,00,133, మహిళలు 1,04,737, ఇతరులు నలుగురు ఉన్నారు.



పార్వతీపురం మన్యం జిల్లా మ్యాప్

మహిళా ఓటర్లే ఎక్కువ

పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారారు. ఈ నాలుగు నియోజవర్గాల్లో వారి సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉంది. మొత్తం ఓటర్లలో 16,179 మంది మహిళా ఓటర్లు పురుషుల కంటే అధికంగా ఉన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో గెలుపు ఓటములపై వారి ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.



వలంటీర్లతో బలవంతపు రాజీనామాలు



కొత్తవలస, మే 7: మండలంలో వలంటీర్ల బలవంతపు రాజీనామాలు కొనసాగుతున్నాయి. వలంటీర్లు రాజీనామాలకు ఇష్టపడక పోయినప్పటికీ... అధికారపార్టీకి చెందిన ఓ నియోజకవర్గ ప్రజాప్రతినిధి వలంటీర్లకు స్వయంగా ఫోన్ చేసి రాజీనామా చేయాలని.. ఒక వేళ చేయకపోతే మళ్లీ తమ ప్రభుత్వం వచ్చినప్పుడు రాజీనామా చేయని వలంటీర్లను తొలగించి.. కొత్తవారిని నియమించుకుంటామని చెబుతున్నట్టు సమాచారం. మండలంలో 401 మంది వలంటీర్లు ఉండగా... ఇంత వరకు 282 మంది రాజీనామాలు చేసినట్టు ఎంపీడీఓ రమణయ్య తెలిపారు. ఇప్పుడు రాజీనామా చేసిన వారినే మరికొద్ది రోజులలో వచ్చే తమ ప్రభుత్వంలో వలంటీర్లుగా కొనసాగిస్తామని కడుబండి స్వయంగా చెబుతున్నారు. మిగిలిన 119 మంది వలంటీర్లతో రాజీనామాలు చేయించేందుకు ఒత్తిడి పెరుగుతోంది. తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం వలంటీర్లు ఎవరూ రాజీనామాలు చేయొద్దని... వారికి తాము అండగా ఉంటామని చెబుతున్నారు.

నదుల అనుసంధానమే లక్ష్యం

- రైతులకు సాగునీరు అందించాలి
- ప్రచారంలో కూటమి అభ్యర్థులకు నీరాజనం
- నాతో పాటు అందరి గెలుపునకు అదే నిదర్శనం
- స్థానిక సమస్యల పరిష్కారమే అజెండా
- కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

'ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే నాతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యే అభ్యర్థులందరి గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. నదుల అనుసంధానం చేస్తే రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. తద్వారా పంటలు బాగా పండుతాయి. యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వలసలను నిరోధించేందుకు అవకాశం ఉంటుంది. దీనిపై దృష్టి పెడతా'నంటున్నారు విజయనగరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...



విజయనగరం కూటమి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజల్లో విశేష ఆదరణ

ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల కూటమి అభ్యర్థులతో ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నాం. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయి. కూటమి ప్రకటించిన సంక్షేమ పథకాలకు మంచి స్పందన లభిస్తోంది.

సూపర్‌సిక్స్‌కు స్పందన

టీడీపీ.. జనసేన..బీజేపీ ఉమ్మడిగా ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళుతున్నాం. ముఖ్యంగా నిరుద్యోగ యువత వలస పోతున్నారు. వీటిని అరికట్టేందుకు వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి... 18ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500. బడికి వెళ్లే పిల్లలు ఎంత మంది ఉన్నా తల్లికి వందనం కింద రూ.15వేలు చొప్పున జమ.... ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితం... ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం... రైతులకు ఏడాదికి రూ.20 వేలు. వీటితో పాటు గతంలో టీడీపీ ప్రవేశ పెట్టి... వైసీపీ ప్రభుత్వం ఎత్తివేసిన ఆదరణ... ఇలా 21 సంక్షేమ పథకాలు తిరిగి పునరుద్ధరిస్తాం. పరిశ్రమలు స్థాపించి.. స్థానికంగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఐటీ పరిశ్రమలకు ఊపు తెచ్చి స్థానికంగా ఉపాధి కల్పిస్తాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.10లక్షలకు పెంచుతాం.

స్థానికంగా ఉపాధిపై దృష్టి

జిల్లాలో వ్యవసాయ అధారిత పరిశ్రమలతో పాటు ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలను వైసీపీ ప్రభుత్వం మూత వేయించింది. కొత్త పరిశ్రమలు నెలకొల్పలేదు సరికదా ఉన్న పరిశ్రమలను మూత వేయించి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడేలా చేసింది. బొబ్బిలి, భీమసింగి చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు కృషి చేస్తాం. ఫెర్రో పరిశ్రమలకు చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు విద్యుత్ రాయితీలు అందించి ప్రోత్సహించారు. మళ్లీ అధికారంలోకి వస్తే పరిశ్రమలను నెలకొల్పే వారికి చేదోడు అందిస్తాం. నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

నదుల అనుసంధానంతో మేలు

రైతులు.. పేదల సంక్షేమం కోసం టీడీపీ కూటమి కట్టుబడి ఉంది. ముఖ్యంగా రైతులకు పుష్కలంగా సాగునీరు అందించగలిగితే బంగారు పంటలు పండిస్తారు. దీని ద్వారా ఉత్పాదక శక్తి పెరిగి.. సంపద వృద్ధి చెందుతుంది. నదులు, కాల్వల అనుసంధానం ద్వారా తోటపల్లి, తారకరామ తీర్థ సాగర్, ఆంధ్ర, పెద్ద గెడ్డ, జంఝావతి సాగునీటి ప్రాజెక్టుల ఆయకట్టు రైతాంగానికి పుష్కలంగా నీరు అందించవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానం కోసం ప్రధానికి వినతిపత్రం అందించా.

ప్రభుత్వంపై వ్యతిరేకత

ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత... స్థానిక ప్రజా ప్రతినిధులు చేస్తున్న దందాలు... భూకుంభకోణాలు, ఇసుక మాఫియా... కక్షలు... అణచివేతలు.... పింఛన్ల పంపిణీలో చేస్తున్న ఇబ్బందులు ఇవన్నీ మాకు కలసి వస్తున్నాయి. హక్కుల కోసం పోరాడినా.. అన్యాయం జరిగిందని ప్రశ్నించే వారిపై తిరిగి కేసులు పెట్టి వేధించడం... అరాచక పాలనతో ప్రజలు విసుగుచెందారు. దీనికితోడు వైసీపీ ఎన్నికల హామీల్లో కొత్తదనం లేకపోవడం కూడా మాకు కలసివస్తోంది.

విజయం ఖాయం

అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులతో ప్రచారంలో పాల్గొంటున్నపుడు వచ్చే స్పందన చూస్తే అందరూ విజయ ఢంకా మోగిస్తారన్న నమ్మకం బలపడుతోంది. విజయనగరం, చీపురుపల్లి వంటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కీలక వైసీపీ నాయకులు టీడీపీలో చేరడం కలిసి వస్తోంది. విజయనగరం జిల్లా టీడీపీకి కంచుకోటని మళ్లీ రుజువు కాబోతోంది. ఈసారి మార్పు ఖాయం. టీడీపీ అధినేత నాపై నమ్మకంతో సీటు కేటాయించారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు వీలుగా విస్తృతంగా అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలలో ప్రచారంలో పాల్గొంటున్నాను. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాల కారణంగా రాష్ట్ర ప్రజానీకం పడుతున్న ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నాం. అధికారంలోకి వస్తే ప్రజలకు కూటమి చేసే సంక్షేమ, అభివృద్ధి అంశాలు వివరిస్తున్నాం.

చంద్రబాబుతోనే భవిష్యత్తు

ఈ ఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవి. తమ ఓటు కీలకమని ప్రజలు కూడా గుర్తిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తును, నిరాదరణకు గురైన అన్ని రంగాలను మళ్లీ గాడిలో పెట్టే సత్తా చంద్రబాబుకే ఉంది. 2014 మాదిరిగానే టీడీపీ అధినేత చంద్రబాబుకే ఓటర్లు పట్టం కట్టనున్నారు. జిల్లాలో ఎంపీతో పాటు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయం.

మీకు ఓటర్ స్లిప్ అందలేదా?



(విజయనగరం)


లోక్‌సభ, అసెంబ్లీ నియోజవర్గాలకు సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న పోలింగ్ జరగనుంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతుండడంతో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ ముమ్మరంగా జరుగుతోంది. ప్రతిఇంటికి వెళ్లి ఓటరు స్లిప్పులను అందించడానికి బూత్‌లెవల్ ఆఫీసర్ల (బీఎల్వో)కు బాధ్యతలు అప్పగించారు. కానీ, చాలామందికి ఓటరు స్లిప్పులు అందడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సంబంధిత బీఎల్వో మొబైల్ నంబర్ తెలిస్తే ఫోన్‌చేసి వారి నుంచి పొందే అవకాశముంది.

ఏం చేయాలంటే..

ఓటరు స్లిప్పులు ఎన్నికల సిబ్బంది నుంచి అందకపోతే ఆన్‌లైన్, మొబైల్ యాప్, హెల్ప్ లైన్ నెంబర్, మొబైల్ ఎస్ఎంఎస్ ద్వారా పొందడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఒకవేళ ఫిజికల్ లేదా డిజిటల్ ఓటరు స్లిప్ లేకపోయినా నేరుగా పోలింగ్ బూత్‌కు వెళ్లి చెక్ చేసుకోవచ్చు. అదే పోలింగ్ కేంద్రంలో పేరు ఉంటే గుర్తింపు కార్డును చూపి ఓటు వేయవచ్చు.

ఒక్క మెసేజ్‌తో..

ఓటరు గుర్తింపు కార్డు నెంబర్‌ను టైప్ చేసి 1950 లేదా 92117 28082 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపితే వివరాలు వస్తాయి. ఎటువంటి రుసుం లేకుండానే ఈ నెంబరుకు పంపిన వివరాలను సరిపోల్చుకుని ఎన్నికల సంఘం తగిన సమాచారాన్ని పంపుతుంది.



ఆన్‌లైన్‌లో అయితే..

సీఈవో.ఏపీ.ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో సెర్చ్ యువర్ నేమ్- అసెంబ్లీ- ఓటర్స్ సర్వీస్ పోర్టల్ మెనూ ద్వారా ఓటరు గుర్తింపు కార్డు లేదా మొబైల్ నెంబర్‌లేదా పేరును ఇవ్వడం ద్వారా ఏ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయవచ్చో తెలుసుకోవడంతో పాటు డిజిటల్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే ఎలక్ట్రోరల్‌సెర్చ్. ఈసీఐ. గవర్నమెంట్.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా ఇవే వివరాలను పొందుపరిచి ఓటర్ డిజిటల్ స్లిప్‌ను పొందవచ్చును.

టోల్- ఫ్రీ నెంబర్ ద్వారా..

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్ (టోల్-ఫ్రీ) నెంబర్ 1950కి ఫోన్‌చేసి ఓటర్ల వివరాలను లేదా ఓటరు గుర్తింపు కార్డు నెంబర్‌ను తెలియజేయడం ద్వారా కూడా పోలింగ్ కేంద్రం, బూత్‌నెంబర్ తదితర వివరాలను పొందవచ్చు.

మెయిల్ నుంచి..

ఎన్నికల సంఘానికి మెయిల్ (కంప్లైయింట్స్ రేటాఫ్ ఈసీఐ గవర్నమెంట్.ఇన్) ద్వారా కూడా మన గ్రీవెన్స్‌ను ఇచ్చి పోలింగ్‌బూత్ వివరాలను తిరిగి మెయిల్ ద్వారానే పొందవచ్చు.

మొబైల్ యాప్‌తో..

ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ అన్న అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను ఇవ్వాలి. దీని ద్వారా ఏ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు వేయవచ్చో తెలుసుకోవచ్చు.

ఇలా కూడా పొందొచ్చు..

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూఓటర్స్. ఈసీఐ. గవర్నమెంట్. ఇన్ అనే వెబ్‌సైట్‌లో సెర్చ్ ఇన్ ఎలక్టోరల్ రోల్ అన్న ఆప్షన్‌ను సెలెక్ట్ చేసి వ్యక్తుల వివరాలను పొందుపరచడం ద్వారా కూడా తెలుసుకోవచ్చు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సీఈవోఏపీ.ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఆఫీసర్స్ డీటెయిల్స్ -బూత్‌లెవల్ ఆఫీసర్స్ డీటెయిల్స్ అన్న ఆప్షన్ ద్వారా జిల్లా, నియోజవర్గం, అక్కడి పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్వోల ఫోన్‌నెంబర్లను తెలుసుకుని వారికి ఫోన్‌చేసి బూత్ నెంబర్ వివరాలను పొందొచ్చు.



యువతతో కరచాలనం చేస్తున్న టీడీపీ యువనేత లోకేష్

ఐటీ హబ్‌గా విశాఖ

- కొత్త పరిశ్రమలు తీసుకొస్తాం
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- నాణ్యమైన విద్యను అందిస్తాం
- 'యువగళం' ముఖాముఖిలో నారా లోకేష్

'ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తే రాష్ట్రానికి ఐటీ పరిశ్రమలు తీసుకొస్తాం. విశాఖను ఐటీ హబ్‌కు కేంద్రంగా తీర్చిదిద్దుతాం. కేజీ నుంచి పీజీ వరకు విద్యను బలోపేతం చేస్తాం. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్లు ఇస్తామ'ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. మంగళవారం రాత్రి విజయనగరంలోని అయోధ్య మైదానంలో 'యువగళం' కార్యక్రమంలో భాగంగా యువతతో ముఖాముఖి నిర్వహించారు. ఆ వివరాలు...

విజయనగరం (ఆంధ్రజ్యోతి)/విజయనగరం రూరల్

● **యశస్వి భార్గవి:** ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నా రు. వాటి పరిష్కారానికి మీరేం చర్యలు చేపట్టనున్నారు?

నారా లోకేష్: ప్రభుత్వ ఉద్యోగులకు 2014 నుంచి 2019 వరకూ ప్రతి నెల జీతాలు పడేవి. పెన్షనర్లకు ఒకటినే పెన్షన్ ఇచ్చేవారం. ఫిట్‌మెంట్, డీఏలు తదితర వాటిపై స్పష్టమైన విధానంతో చంద్రబాబు ముందుకు వెళ్లారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. డీఏ, ఫిట్‌మెంట్ కూడా లేదు. నెలైనా జీతం రాని పరిస్థితి ఉంది. ఉద్యోగులు అంతా ఆలోచించాలి.

● **ఓ విద్యార్థి:** కళాశాలలో చదువుతూ, పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ, ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసి న నిధులు విడుదల చేయలేదు. ఇబ్బందిగా ఉంది.

నారా లోకేష్: అమెరికాలో చదువు పూర్తయి...సెలవుల్లో నేను కూడా పార్ట్‌టైం ఉద్యోగం చేసేవాడిని. అయితే ప్రభుత్వపరంగా విద్య కు అవకాశం కల్పిస్తాం. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తాం..

● **రాజశేఖర్:** రాష్ట్రంలో యూనివర్సిటీలను ఈ ప్రభుత్వం గాలికొది లేసింది. కేవలం రెండు యూనివర్సిటీలకు సంబంధించినం త వరకూ పర్వాలేదు. మిగతా యూనివర్సిటీల్లో నాణ్యమైన విద్య అందడం లేదు. ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగాలకు సంబంధించిన కోర్సులు ఉండడం లేదు. మీరు అధికారంలోకి వస్తే ఏం చేస్తారు.?

నారా లోకేష్: రాష్ట్రంలో యూనివర్సిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. యూనివర్సిటీలకు ఇవ్వవలసిన గ్రాంట్లు ఇవ్వడం లేదు.. దీనివల్ల ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కే చర్యలు చేపడతాం. యూనివర్సిటీ విద్యను బలోపేతం చేస్తాం. నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయనున్నాం. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతాం.

● **మహేష్ (ఏయూ పీజీ విద్యార్థి):** జగన్ యువతకు ప్రోత్సాహమిస్తామన్నారు. కానీ ఆచరణలో అది విఫలమైంది. మీరు అధికార బాధ్యతలు చేపడితే యువతకు ప్రోత్సాహం కోసం ప్రణాళిక సిద్ధం చేస్తారా?

నారా లోకేష్: తప్పకుండా. దేశానికి, రాష్ట్రానికి యువత అవసరం ఉంది. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ, వ్యాపారం ఇలా ఏ రంగంలో వెళతారన్నది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ప్రభుత్వ పరంగా మేమేం చేయాలో అది చేస్తాం. ముఖ్యంగా పరిశ్రమలు తీసుకువస్తాం. వ్యాపారాలకు అవకాశాలు కల్పిస్తాం. దామాషా ప్రకారం కార్పొరేషన్లు బలోపేతం చేసి.. వాటి ద్వారా కూడా ఉపాధి, వ్యాపారానికి అవకాశాలు కల్పిస్తాం.

● **ఓ ఆటో డ్రైవర్:** డిగ్రీ చదివాను. ఉద్యోగం రాక.. ఆటో కొనుగోలు చేసి జీవనోపాధి సాగిస్తున్నాను.. ఆటోలో నలుగురు ఉన్నా కేసులు రాసేస్తున్నారు. ఈ విధంగా ఆటో డ్రైవర్ల జీవితం ఇబ్బందుల మయంగా మారుతోంది. మీరు అధికారం చేపడితే.. ఆటో డ్రైవర్ల గురించి ఏమైనా చేస్తారా?

నారా లోకేష్: ఆటోలకి సంబంధించి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. గ్రీన్‌ట్యాక్స్ వంటి పన్నులు ఉన్నాయి. వాటిని తగ్గించే ఏర్పాటు చేస్తాం.



● **వనిత:** రాజధాని లేని రాష్ట్రమైంది. ఎక్కడికి వెళ్లినా రాజధాని గురించి అడుగుతున్నారు. మీరేమో రాజధాని నిర్మాణం ప్రారంభించామన్నారు. జగన్ మూడు రాజధానులు అంటున్నారు? ఎన్‌డీఏ కూటమి అధికార పగ్గాలు చేపడితే రాజధానిగా అమరావతిని కొనసాగిస్తారా?

నారా లోకేష్: తప్పకుండా.. రాష్ట్రానికి రాజధాని అమరావతే. అసెంబ్లీలో కూడా ఇదే విషయం స్పష్టం చేశాం. జగన్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత అమరావతికి సంబంధించిన పనులు నిర్వహిస్తారనుకున్నాం. కానీ చేయలేదు. మూడు రాజధానులు అంటూ జగన్ ప్రచారం చేశారు. కర్నూలులో న్యాయ రాజధాని అన్నారు. ఇందుకు సంబంధించి ఐదేళ్ల కాలంలో ఒక్క ఇటుక కూడా అక్కడ పెట్టలేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. అధికార వికేంద్రీకరణ.. ఇదే విధానంతో ముందుకు వెళతాం. అధికారం చేపట్టిన వెంటనే విశాఖను ఐటీ హబ్‌కు కేంద్రంగా తీర్చిదిద్దుతాం.



● **ప్రసాద్:** ఈ ప్రభుత్వ హయాంలో క్రీడలకు ప్రోత్సాహం కరువైంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడినైన నాకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నది లక్ష్యం. ఐదేళ్ల కాలంలో అది సాధ్యపడలేదు. ఎన్‌డీఏ కూటమి రాష్ట్రంలో అధికారం చేపడితే క్రీడా వసతులు... క్రీడాకారులకు ప్రోత్సాహం ఏ విధంగా ఉంటుంది?

నారా లోకేష్: శాప్ చైర్మన్‌గా టిక్ టాక్ రీల్స్ చేసుకునే వారికి ఇచ్చారు. ఆయన క్రీడాభివృద్ధిని విస్మరించారు. ఎన్‌డీఏ కూటమి విజయం సాధించిన వెంటనే క్రీడా వసతులు కల్పిస్తాం. క్రీడామైదానాలు అభివృద్ధి చేస్తాం. బ్యాడ్మింటన్ క్రీడాకారులు గోపీచంద్‌కు హైదరాబాద్‌లో నివాసానికి చంద్రబాబు స్థలాన్ని ఇచ్చారు. క్రీడా అకాడమీ ఏర్పాటుకు సహకరించారు. మంగళగిరిలో క్రికెట్ క్రీడకు ప్రోత్సాహం ఇస్తున్నాం. ఎప్పటికప్పుడు క్రీడా పోటీలు నిర్వహిస్తాం. కిట్‌లు కూడా ఇస్తాం.



● **హిమ:** రాష్ట్రంలో ఎన్నో అక్రమాలు జరిగాయి. అప్పుల్లో ముంచేశారు. ఎన్‌డీఏ కూటమి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళతారా?

నారా లోకేష్: జగన్ అక్రమాలకు సంబంధించి ఒక చట్టం తీసుకువచ్చి.. విచారణ చేపడతాం. ప్రధాని నరేంద్రమోదీ చెప్పినట్టు అవినీతి, అక్రమాలపై చర్యలు ఉంటాయి.. లాండ్, శాండ్, మైన్, మద్యంలో ఎన్నో అక్రమాలు, అవినీతి జరిగాయి. వీటిని కక్కిస్తాం.



మాధవి: బీటెక్ చదివాను. ఉద్యోగం నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలో తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నాను. ఈ రాష్ట్రంలో ఐటీ కంపెనీలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. స్కిల్ డెవలప్‌మెంట్ కూడా తగ్గింది. కూటమి అధికారంలోకి వస్తే ఏవిధంగా ఐటీ పరిశ్రమలను ప్రోత్సహిస్తారు?

నారా లోకేష్: చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్. 2014 నుంచి 2019 వరకూ కొత్త పరిశ్రమలు ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఇదే విషయమై జగన్మోహన్‌రెడ్డి ఆధారాల్లేని కేసులు నమోదు చేయించి... చంద్రబాబును అకారణంగా 53 రోజులు జైల్లో పెట్టారు. కేసుల్లో పస లేకపోవడంతో సింహంలా బయటకు వచ్చారు. 2024 ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తే, ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం. కర్ణాటక, గుజరాత్, ఝార్ఖండ్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తాం. రుషికొండను బోడికొండను చేశారు. రూ.500 కోట్లు వ్యయం చేసి.. అక్కడ ప్యాలెస్ నిర్మించాలని చూశారు. ఈ రూ.500 కోట్లు ఉంటే.. విజయనగరం లాంటి ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందేవి. జగన్ ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగింది..



● **సత్తిరాజు:** కోళ్ల ఫారం పెట్టుకున్నాను. ఫారం-26 ప్రకారం నాకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదు. నా పిల్లల పరిస్థితి కూడా అదే. ఎన్‌డీఏ కూటమి వస్తే నాలాంటి వారిని ఆదుకోవాలి.

నారా లోకేష్: అధికారంలోకి రాగానే కార్పొరేషన్లన్నీ బలోపేతం చేస్తాం. వాటి ద్వారా రుణాలు ఇప్పించి, వ్యాపారాలకు పెట్టుబడి అందిస్తాం. ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం.



● **సుప్రియ:** నేను ఇంజనీరింగ్ చేశాను. ప్రస్తుతం బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు రావా? ఎన్‌డీఏ కూటమి వస్తే ఈ దిశగా ఆలోచన చేస్తారా?

నారా లోకేష్: నేను ఐటీ మంత్రిగా బాధ్యతలు నిర్వహించినప్పుడు, ఎఐఎంఎల్, ఆదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌తో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని చెప్పాం. వారు ముందుకు వచ్చినా... ఐదేళ్ల కాలంలో జగన్ అస్తవ్యస్త నిర్ణయాల వల్ల అవి వెనక్కిపోయాయి. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే, యధావిధిగా వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం..



● **హేమంత్, (లా విద్యార్థి):** జీఓ నెంబరు 3ను రద్దు చేయాలి. దీని వల్ల నష్టం జరుగుతోంది. ఉద్యో గ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యో గ యువత ఇబ్బందులు పడుతున్నారు.

నారా లోకేష్: జీఓ నెంబరు 3పై న్యాయ పోరాటం చేస్తాం. దీని వల్ల ఎవరికీ నష్టం జరగకూడదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయ మై స్పష్టంగా చెబుతున్నాం. ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పి స్తాం. ఉద్యోగం వచ్చినంత వరకూ నిరుద్యోగ భృతిని నిరుద్యోగులకు అందజేస్తాం. కొత్త పరిశ్రమలు తీసుకువస్తాం. ఉపాధి, ఉద్యోగ అవకా శాలు మెరుగుపరుస్తాం.

● **ఓ యువకుడు:** పోలీసు కానిస్టేబుళ్ల భర్తీకి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే దీనిని కొనసాగిస్తారా? రానున్న ఐదేళ్లలో కూడా పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు ఇస్తారా?

నారా లోకేష్: తప్పకుండా.. పోలీసు కానిస్టేబుళ్ల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్‌ను కొనసాగిస్తాం. రాష్ట్రంలో అవసరాన్ని బట్టి పోలీసు ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడతాం. ఒక్క పోలీసు ఉద్యోగాలే కాదు.. క్రమపద్ధతిలో.. ప్రణాళికాయుతంగా ముందుకు సాగి, నిరుద్యోగులకు సంబంధించి నోటిఫికేషన్లు ఇవ్వనున్నాం. కేజీ నుంచి పీజీ వరకూ విద్యను బలోపేతం చేస్తాం.

మీ ఆడపిల్లగా ఒక్క అవకాశం ఇవ్వండి

- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా
- కుంభకోణాలను బయటకు తీస్తా
- ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తా
- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి

(సాలూరు)

'ఒక్క అవకాశం ఇవ్వండి. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరి మన్నలను పొందేలా అభివృద్ధి, సంక్షేమం అమలు చేసి చూపిస్తా.... అలా చేయకుంటే పూర్తిగా రాజకీయ సన్యాసం చేస్తా. 18 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, గిరిజన సంక్షేమ మంత్రిగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ ఇంకులేని పెన్నులా ఉన్న వ్యక్తిలా వ్యవహరించడం నాకు రాదు. నిజాయితీగా ఉంటూ కుల, మత, ప్రాంతీయ, వర్గం భేదం లేకుండా వెనుకబడిన ప్రతి ఒక్కరి అభివృద్ధే పరమావధిగా పనిచేస్తా. అభివృద్ధి నెపంతో కుంభకోణాలకు కేంద్రబిందువుగా మారిన వారి జాతకాలను ఆధారాలతో బయట పెడతా. కొండ కోనలకు పరిమితమైన నా గిరిజనుల బతుకుల్లో కొత్త వెలుగులు వచ్చేలా అహర్నిశలు శ్రమిస్తా'నని సాలూరు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...



సాలూరు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు వెనుకబడిపోయింది

గత 18 ఏళ్లుగా సాలూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయింది. విద్య, వైద్య రంగాల్లో ఎలాంటి మార్పు లేదు. గిరిజన నియోజకవర్గం. అందులో పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం. అక్కడి నుంచి గెలిచిన అభ్యర్థి గిరిజన సంక్షేమ మంత్రిగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉంటే ప్రజలకు ఎంతో ఆనందం. అలాంటి పదవిలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేయలేకపోవటం దురదృష్టకరం. నేను ఎమ్మెల్సీగా ఉండి ఎన్నోసార్లు మా నాయకుడు చంద్ర బాబుతో మాట్లాడి.. వంద పడకల ఆసుపత్రిని తీసుకొని వచ్చాను. ఆ ఆసుపత్రి నిర్మాణం 50 శాతం కూడా పూర్తి చేయకపోవడం దారుణం. అస్సలు ఆటోనగర్‌ను పట్టించు కోలేదు. వేల మందికి ఉపాధి కల్పించిన జీగిరాం జూట్ ఫ్యాక్టరీ మూతపడినా పట్టించుకోని యంత్రాంగం ఉండడం మన దౌర్భాగ్యం

డోలీ బాధలు తప్పిస్తా

మా నాయకుడు చంద్రబాబు అధికారంలో ఉన్నపుడు గిరిశిఖర గ్రామాల్లో రోడ్లు వేయించాం. చంద్రన్న బాట ద్వారా ఎన్నో సీసీ రోడ్లు నిర్మించాం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పూర్తిగా ప్రతి గిరిజన గ్రామానికీ రహదారి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాం. డోలీ మోతలు లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపడతాం. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి కొఠియా గ్రామాల్లో పూర్తి స్థాయిలో రహదారులు వేసేందుకు చర్యలు తీసుకుంటాం.

గిరిజన యువతకు షెడ్యూల్డ్ ధ్రువపత్రాలు

గిరిజన నిరుద్యోగ యువత ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న షెడ్యూల్డ్ ధ్రువపత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటా. మక్కువ, సాలూరు మండలాల్లో భూ పట్టాల కోసం నిరసనలు చేస్తున్న గిరిజనుల సమస్యను తప్పక పరిష్కరిస్తాను. జీవో నెం-3ని పునరుద్ధరింపజేస్తాను. ఐటీడీఏ ద్వారా సంక్షేమ పథకాలు అందేలా చూస్తా.

సాలూరుకు న్యాయం చేయలేదు

పార్వతీపురం మన్యం జిల్లాగా అవతరించిన తర్వాత ఇక్కడి ఎమ్మెల్యే కేవలం తన మంత్రి పదవి కోసం చూసుకున్నారే తప్ప సాలూరుకు ఎలాంటి న్యాయం చేయలేదు. కొఠియా గ్రామాలతో ఉన్న సాలూరుకు ఓ రెవెన్యూ సబ్ డివిజన్ కూడా లేకపోవడం దారుణం.

వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదు

ఈ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. పేదలందరికీ ఇళ్ల పథకం కోసం ఎందుకూ పనికిరాని భూమిని కేవలం రూ.ఐదు లక్షలకు కొనుగోలు చేసి ప్రభుత్వం నుంచి ఎకరాకు రూ.22 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేశారు. కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు జైకా నిధులు కోట్లాది రూపాయలు వస్తే... ఈ ఐదేళ్లలో 20 శాతం మాత్రమే ఖర్చు చేశారు. 80 శాతం ఖర్చు చేయకపోవటం దారుణం. ఇసుక కుంభకోణం అంతా ఇంతా కాదు. ఒకప్పుడు అద్దె ఇంట్లో ఉన్న ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధికి కోట్లాది రూపాయల విలువ చేసే భవంతులు, ఆస్తులు ఎలా వచ్చాయి? నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేసి.. మంత్రిగా... ఉప ముఖ్యమంత్రిగా కూడా ఉండి... అభివృద్ధి చేయకపోతే లాభమేంటి?

ఒక్క అవకాశం ఇవ్వండి

నాకు ఒక్క అవకాశం ఇస్తే ఎమ్మెల్యే అంటే ఏంటో... ప్రజలకు సంక్షేమ పథకాలు ఎలా అందజేయాలో... అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా. స్వయం నిర్ణయాధికారం ఎలా ఉంటుందో.. నాయకులంటే ఎలా ఉండాలో చూపిస్తాను. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని పట్టణ నడిబొడ్డున ఉండేలా కృషి చేస్తాను. అసంపూర్తి వంతెనలను పూర్తి చేయిస్తాను. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో అందేలా కృషి చేస్తాను. ఐటీడీఏకి తక్షణం స్థలం కేటాయించి... అద్దె భవనం నుంచి శాశ్వత భవనంలోకి మార్చేందుకు కృషి చేస్తాను.

అడుగడుగునా ఆదరణ

- జోరుగా కూటమి అభ్యర్థుల ప్రచారం

టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల ప్రచారానికి ఎక్కడికక్కడ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అభ్యర్థులతో పాటు ప్రజలు కూడా ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. తెర్లాం మండలం నందిగాంలో బొబ్బిలి టీడీపీ అభ్యర్థి బేబీనాయన, రాజాం మండలం మారడబాకలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళి, సీతంపేట మండలం దాబర గ్రామంలో పాలకొండ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ ప్రచారం చేశారు. గుర్ల మండలంలో చీపురుపల్లి టీడీపీ అభ్యర్థి కళా వెంకటరావు, పాచిపెంట మండలంలో సాలూరు టీడీపీ అభ్యర్థి సంధ్యారాణి, బలిజిపేట మండలంలో పార్వతీపురం టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర, భోగాపురం మండలంలో నెల్లిమర్ల జనసేన అభ్యర్థి నాగమాధవి విస్తృత ప్రచారం చేశారు.



గుర్ల: కోలాటం సభ్యులతో కళా వెంకటరావు



తెర్లాం: నందిగాంలో ప్రచారం చేస్తున్న బేబీనాయన



పాచిపెంట: ప్రసంగిస్తున్న సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి



బలిజిపేట: ప్రచారం చేస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర



రాజాం: మారడబాకలో ప్రచారం చేస్తున్న కొండ్రు మురళి



భోగాపురం: ప్రచారం చేస్తున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి నాగమాధవి



సీతంపేట: దాబర గ్రామంలో పాలకొండ టీడీపీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ

జిల్లాలో 14,632 పోస్టల్ బ్యాలెట్లు

కలెక్టరేట్, మే7: విజయనగరం జిల్లా వ్యాప్తంగా ఈ మూడు రోజుల్లో 14,632 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు వేశారు. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 2,467 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. మూడో రోజు మంగళవారం 3,638 మంది జిల్లా ఉద్యోగులు ఓటు వేయగా... ఇతర జిల్లాల వారు 758 మంది ఓటేశారు. జిల్లాకు సంబంధించి రాజాం నియోజకవర్గం నుంచి 391, చీపురుపల్లి నుంచి 306, గజపతినగరం నుంచి 497, నెల్లిమర్ల నుంచి 378, విజయనగరం నుంచి 1,020, బొబ్బిలి నుంచి 569, ఎస్.కోట నుంచి 477 మంది మంగళవారం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు.

కూటమి గెలుపు అత్యవసరం: విద్యావతీదేవి



విజయనగరం 13వ డివిజన్‌లో ప్రచారంలో విద్యావతీ దేవి

విజయనగరం రూరల్, మే 7: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం చాలా అవసరమని టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు చిన్న కుమార్తె డాక్టర్ విద్యావతీ దేవి అన్నారు. మంగళవారం విజయనగరంలోని 13వ డివిజన్‌లోని కొత్తపేట, యాదవ వీధి, కూరాకుల వీధిలో ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైందని, పరిపాలన గాడి తప్పిందని, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదని, ఈ పాలనలో అందరూ ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు కలిశెట్టి అప్పలనాయుడు, అదితి గజపతిరాజును రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లిన ఆమెకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. నుదుట కుంకుమ దిద్ది హారతులు పట్టారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి చందక స్వప్న యాదవ్, టీడీపీ నాయకులు చందక తాతియ్యలు, జి జనార్దన్, కె సంతోష్, డి రామకృష్ణ, జనసేన పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఒక వైపు వర్షం కురుస్తున్నా, పార్టీ నాయకులు, కార్యకర్తలు తడుచుకుంటూ ప్రచారం నిర్వహించారు.

చంద్రబాబుకే పట్టం కట్టాలి: బేబీనాయన

బొబ్బిలి: గ్రామస్థులంతా ఐక్యంగా ఉండి చంద్రబాబుకు పట్టంకడితే రైతాంగానికి రాబోయేవన్నీ మంచి రోజులేనని బొబ్బిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన అన్నారు. బొబ్బిలి మండలం కారాడ, అలజంగి, పిరిడి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలు బేబీనాయనకు ఘనస్వాగతం పలికారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఇరిగేషన్, వ్యవసాయపరంగా ఆధారపడి ఉన్న ఈ గ్రామాలలో సాగునీటి వనరుల నిర్వహణ అభివృద్ధి కోసం పెద్ద పీటవేస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాజయ్యపేట, నందిగాం, నందబలగ, కుసుమూరు, రామన్న అగ్రహారం, చిన నందబలగ గ్రామాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి తమకు మద్దతు తెలపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధికి దిక్సూచి లాంటివని, మీ భవిష్యత్ కోసం టీడీపీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట నాయడు, వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మరడాన రవి, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



బొబ్బిలి: అలజంగిలో ప్రచారం చేస్తున్న బేబీనాయన

వైసీపీ హయాంలో రైతులకు అన్యాయం: కోండ్రు



పార్టీలో చేరిన వారితో కోండ్రు మురళి

రాజాం: వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసి రైతులకు అన్యాయం చేశారని మాజీ మంత్రి, రాజాం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ అన్నారు. రాజాంలోని కోండ్రు క్యాంప్ కార్యాలయంలో రాజాం టౌన్, అక్కన్న అగ్రహారం, జాడపేట, బాలికావలసకు చెందిన 80 కుటుంబాలు వైసీపీని వీడి కోండ్రు సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ ఈ ప్రభు త్వంపై అన్నివర్గాలకూ విశ్వాసం పోయిందని, రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. రైతుకు అవసరమైన సాగునీటి వ్యవస్థను పట్టించుకోకుండా గాలికొదిలేశారన్నారు. రాజాం టౌన్ గాయిత్రి కాలనీకి చెందిన 25 కుటుంబాలు, రేగిడి మండలం బాలికావలసకు చెందిన 15 కుటుంబాలు, జాడపేటకు చెందిన 20 కుటుంబాలు, అక్కన్న అగ్రహారానికి చెందిన 20 కుటుంబాల వారికి కోండ్రు కండువాలువేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ చేరికల కార్యక్రమంలో టీడీపీ నేతలు దూబ ధర్మారావు, గురవాన నారాయణ రావు, వికాంతి, సన్నిబాబు, మహేష్, గురువాన ధనంజయ్, గురవాన రమేష్ తదితరులున్నారు. రాజాం పట్టణంలో 9 వార్డులో ఉరిటి సురేంద్ర, బెహరా తవుడు తదితరులు ఇంటింట ప్రచారం చేశారు. ● **రాజాం రూరల్:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ విప్లవం వస్తుందని తెదేపా సీనియర్ నేత, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు స్పష్టం చేశారు. రాజాం నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్‌కు మద్దతుగా సంతకవిటి మండలం మద్దూరుపేట, శ్రీహరినాయుడు పేట, సంతకవిటి గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మంగళవారం ప్రచారం చేశారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు: కళా



గుర్ల: ప్రచారం చేస్తున్న కళా వెంకటరావు

గుర్ల: నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కూటమి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు అన్నారు. మండలంలోని సదానందపురం, జమ్మపేట, గుర్ల, గోశాడ, శేషపుపేట, గెరిడా తదితర గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజల మధ్యకు వచ్చి పలకరిస్తూ తనను ఆదరించాలని ఆప్యాయంగా ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ప్రజలు కూడా ఆయన కోసం ఎదురుచూస్తూ వర్షంలో తడుస్తూ వచ్చారు. ఈ సందర్భంగా కిమిడి కళావెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సూపర్‌సిక్స్ పథకాలను ప్రకటించామని చెప్పారు. ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటువేసి, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వి.సన్యాసినాయుడు, పార్టీ జిల్లా నా యకుడు కిరణ్‌కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నాగులపల్లి నారాయణరావు, జిల్లా టీ ఎన్ఎస్ఎఫ్ మహిళా అధ్యక్షురాలు విమలారాణి, కిలారి సూర్యనారాయణ, దాసరి శివప్రసాద్, జి.రామనా యుడు, పి.శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు, జనసేన నాయకులు శ్రీనివాసరావు, రమేష్‌రాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

● **గరివిడి:** రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయమని చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని తాటిగూడ మాజీ ఉప సర్పంచ్ అంపోలు రామునాయుడు, యడ్ల కొండలరావు, వెంపడాపు పైడితల్లి, అంపోలు లక్షణరావు, యడ్ల గౌరునాయుడు తదితర 20కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైల బలరాం, శనపతి సన్యాసి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి గెలుపుతోనే అభివృద్ధి: నాగమాధవి

భోగాపురం: కూటమి గెలుపుతోనే నెల్లిమర్ల నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు. మండలంలోని రామచంద్రపేట, అమటాం రాయవలస, దల్లిపేట, భైరెడ్డిపాలెం, రెడ్డికంచేరు, చేపలకంచేరు గ్రామాల్లో ఆమె మంగళవారం ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని విధాలా వెనుకబడి ఉందన్నారు. ఎటువంటి అభివృద్ధి జాడలేదని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఏ పనీ జరగలేదని, కొత్తగా ఎటువంటి పరిశ్రమ రాలేదని, ఉద్యోగ కల్పన జరగలేదని ఆరోపించారు. జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైందని, దీన్ని గాడిలో పెట్టాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందేనన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించగలిగితే యువతకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించుకోవ చ్చు అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. వర్షపు జల్లులు పడుతున్నా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, పార్టీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, మట్టా అయ్యప్పరెడ్డి, కోలా రామసూరి, టీడీపీ కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న నాగమాధవి, బంగార్రాజు

మృత్యువులోనూ వీడని స్నేహబంధం

● రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు



కిరణ్ (ఫైల్) సూరప్పలనాయుడు (ఫైల్)

భోగాపురం: మృత్యువులోనూ వారి స్నేహబంధం వీడలేదు. ఎక్కడికి వెళ్లినా కలిసి వెళ్తుంటారు. కష్ట సుఖాల్లో సహకరించుకుంటారు. విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డెంకాడ మండలం శింగవరం గ్రామానికి చెందిన గూడెపువలస కిరణ్(28), అదే మండలం లంకపేట గ్రామానికి చెందిన లంక సూరప్పలనాయుడు(33) వలంటీర్లుగా విధులు నిర్వహించి ఇటీవల రాజీనామా చేశారు. వారు సోమవారం రాత్రి టీ తాగేందుకు స్కూటీపై భోగాపురంలోని సుందరపేట సమీప టీషాప్‌కు వెళ్లారు. అక్కడి నుంచి పెట్రోల్ కోసమని భోగా పురం సమీపంలో ఉన్న పెట్రోల్ బంకుకు వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి వస్తుండగా, అదే రహదారిలో డెంకాడ మండలం ముంగనాపల్లికి చెందిన పిట్టా సురేష్ కారులో వెళ్తున్నాడు. భోగాపురం పెదఖానాల సమీప జాతీయ రహదారిపైకి వచ్చేసరికి ముందు వెళ్తున్న స్కూటీని కారు వెనుక నుంచి బలంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారు పల్టీలు కొడుతూ జాతీయరహదారి పక్కనే ఉన్న వాగు తుప్పల్లోకి ఎగిరి పడింది. స్కూటీ పూర్తిగా నుజ్జు కాగా, స్కూటీపై వెళ్తున్న కిరణ్, సూరప్పలనాయుడు అక్కడికక్కడే మృతి చెందారు. తుప్పల్లో పడిన కారులో తీవ్రగాయాలై ఉన్న పిట్టా సురేష్‌ను బయటకు తీసి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు, ఆయా గ్రామస్థులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గూడెపువలస కిరణ్‌కు భార్య, తల్లిదండ్రులు కొండమ్మ, సత్యం ఉన్నారు. కొండమ్మ, సత్యంకు ఒకే ఒక కుమారుడు కిరణ్. మృతుడి భార్య శైలజ ప్రస్తుతం గర్భవతి. కిరణ్ వలంటీరుగా చేస్తూ ఇటీవల రాజీనామా చేశాడు. వ్యవసాయం చేసుకుంటూ తల్లిదండ్రులుకు చేదోడువాదోడుగా ఉండేవాడు. లంక సూరప్పలనాయుడుకు భార్య, ఏడాది పాప, తల్లిదండ్రులు రాజమ్మ, నర్శినాయుడు ఉన్నారు. సూరప్పలనాయుడు కూడా ఒకే ఒక్క కొడుకు. వలంటీర్‌గా విధులు నిర్వహించి ఇటీవల రాజీనామా చేశాడు. పిట్టా నరేష్ మద్యం తాగి అతివేగంగా కారు నడపడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని వాహన చోదకులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సుందరపేట సీహెచ్‌సీకి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఎస్ఐ పి.సూర్యకుమారి తెలిపారు.

మురుగు కాలువ సమస్యను పరిష్కరించండి

నెల్లిమర్ల: 'మా వార్డులో మురుగు కాలువ నిర్మిస్తామని చెప్పి, తవ్వేసి గత ఆరు నెలలుగా వదిలేశారు.. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం' అని నగర పంచాయతీలోని ఏడో వార్డువాసులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడును నిలదీశారు. ఆయన మంగళవారం ఆ వార్డులో ప్రచారం చేయడానికి రాగా, పలువురు మహిళలు కాలువ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలల్లోనే కాలువ నిర్మాణం పూర్తిచేస్తామని ఆయన బదులిచ్చారు.

మంచినీటి సమస్యపై నిలదీత

విజయనగరం దాసన్నపేట: విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఎన్నికల ప్రచారంలో భాగంగా 21 వ డివిజన్‌లో మంగళవారం పర్యటించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వెళ్తున్న ఆయనను మాజీ కౌన్సిలరు గాదు భానుమతితో పాటు, పలువురు మహిళలు తమ, తమ ప్రాంతాలకు మంచినీరు రావడం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య గురించి మహిళలు ప్రస్తావించడంతో ఎమ్మెల్యే కోలగట్ల కాస్త అసహనానికి గురయ్యారు. ఈ లోగా ఆయన అనుచరులు మహిళలని చూడకుండా వారిని పక్కకు వెళ్లమని చెబుతూ వెళ్లిపోయారు. సమస్యలు పరిష్కరించమంటే ఈ విధంగా కోలగట్ల, వారి అనుచరులు వ్యవహరించడం పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు..

సమాజ సేవే ధ్యేయం

డెంకాడ: సమాజ సేవే ధ్యేయంగా ప్రజా సంకల్పమే లక్ష్యంగా పనిచేస్తామని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ నాయకుడు బుట్ట మధు అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి కర్రి కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయనతోపాటు బత్తుల జగదీష్, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి జలది విజయ, విజయనగరం ఎంపీ అభ్యర్థి అచ్చంనాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 38 అసెంబ్లీ స్థానాల్లో 5 ఎంపీ స్థానాల్లో సమాజ్‌వాదీ పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు.

దివ్యాంగులకు మేలు చేస్తాం

బొబ్బిలి: దివ్యాంగులను తన సొంత కుటుంబసభ్యుల మాదిరిగా సాకుతానని బొబ్బిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబీనాయన అన్నారు. స్థానిక సిరిపురపు వీధిలో మంగళవారం ఏఎంసీ మాజీ ఛైర్మన్ పువ్వల శ్రీనివాసరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బేబీనాయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి పంపిస్తే ఇంకా మరెన్నో పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణా కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం కొద్ది రోజుల్లో వస్తుందని, ఇక దివ్యాంగులందరికీ పండగే పండగ అని అన్నారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి చీమల రాంబాబు, బీజేపీ సమన్వయ కర్త మరిశర్ల రామారావునాయుడు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో టీడీపీ ప్రచారం

శృంగవరపుకోట: శృంగవరపుకోట జీసీసీ రోడ్డులో టీడీపీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి పెద్ద కుమార్తె హసిత నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంటి బిడ్డతో కలసి ఇంటింటికీ తిరగారు. సూపర్‌సిక్స్ మేనిఫేస్టోను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి అభ్యర్థి గెలుపునకు సైకిల్ గుర్తుపై ఓటే యాలని కోరారు. నాయకులు పెదగాడి రాజు, బంగారమ్మ తదితరులున్నారు.

ఓటుహక్కుపై అవగాహన

శృంగవరపుకోట: స్థానిక టీచర్స్‌కాలనీలో కుట్టుశిక్షణ పొందుతున్న మహిళలకు ఓటర్ అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకుడు సూర్యారావు ఓటుహక్కుపై మంగళవారం అవగాహన కల్పించారు.

సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

● జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

కలెక్టరేట్, మే 7: పోలింగ్ బూత్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టంచేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తయ్యేవరకూ ప్రతి అంశాన్నీ వారు పరిశీలించి సాధారణ పరిశీలకులకు నివేదిక పంపాల్సి ఉంటుందన్నారు. పీవోలు, ఏపీవోలు, ఎంవోలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన శిక్షణలో ఆమె మంగళవారం మాట్లాడారు. పోలింగ్ రోజున జాగ్రత్తగా ఉండాలన్న ఉద్దేశంతో మూడు విడతలుగా శిక్షణ ఇచ్చామన్నారు. సాధారణ పరిశీలకులు తలేత్ పర్వేజ్ ఇక్బాల్, హనీస్ చాబ్రాలతో కలిసి శిక్షణ నిర్వహించారు. సూక్ష్మ పరిశీలకులంతా 12వ తేదీన ఉదయం నియోజకవర్గం స్థాయిలో డిస్ట్రిబూషన్ సెంటర్‌లో రిపోర్టు చేయాలని, ముందుగా పోలింగ్‌స్టేషన్ పరిధిలో కనీస సౌకర్యాలను తనిఖీ చేసి సాధారణ పరిశీలకులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 5.30కు మాక్ పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న వారికి స్లిప్పులను ఇచ్చి పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం క్లోజ్ బటన్ తప్పనిసరిగా ఆర్‌వో ప్రెస్ చేయాలని నిర్దేశించారు. పోలింగ్ ఏజెంట్లు అభ్యర్థికి ఒక్కరు మాత్రమే బూత్‌లో ఉండాలని, మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఏజెంట్ రిలీవర్ అక్కడ ఉండకూడదని చెప్పారు. ఓటింగ్ విధానం, చాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్లైండ్ ఓటు, రిజెక్టేడ్ ఓటు తదితర ఓట్లను ఎలా వేయాల నే అంశాలను మాస్టర్ ట్రైనర్ సుధాకరరావు వివరించారు.

వైసీపీ హయాంలో దళితులకు తీరని అన్యాయం

బొబ్బిలి: మాయమాటలు చెప్పి అధికారంలోనికి వచ్చిన జగన్మోహనరెడ్డి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని జిల్లా అంబేడ్కర్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సోరు సాంబయ్య ఆరోపించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటరులో జిల్లా దళిత బహుజన ఫ్రంట్ కన్వీనరు గంట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎంతో మంది ఎస్‌సి, ఎస్‌టిలపై లెక్కలేనన్ని అరాచకాలకు, దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ సైకోపాలనకు చరమగీతం పాడాల్సిందేనని పిలుపునిచ్చారు.

కూటమి గెలిస్తేనే అభివృద్ధి

రేగిడి: రాజం నియోజకవర్గం సంపూర్ణఅభివృద్ధి కావాలంటే కోండ్రు మురళీని ఎమ్మెల్యేగా గెలిపించాలని విశ్రాంతి ఆర్డీవో, టీడీపీనేత పీఎంజే బాబు పేర్కొన్నారు. మండలంలో రాజాం టీడీపీ అభ్యర్థి కోండ్రు, విజయనగరం టీడీపీ ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు మద్దతుగా ఉంగరాడమెట్టకూడలి, పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ●**వంగర:** మండల పరిధిలోని వంగర, మగ్గూర తలగాం, మడ్డువలస, కొప్పర కొత్తవలస, కింజంగిలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం మాజీ జడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ● **రాజాం:** రాజాం పట్టణం మారుతీనగర్, ఇతర వీధుల్లో మంగళవారం జనసేన పార్టీనేతలు రాజాం అసెంబ్లీ, విజయనగరం ఎంపీ కుటమి అభ్యర్థులైన కోండ్రు మురళీమోహనరావు, కలిశెట్టి అప్పలనాయుడుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ● **బొబ్బిలి:** బొబ్బిలి ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బేబీనాయన, కలిశెట్టి అప్పలనాయుడుకు మద్దతుగా మాజీ మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణరంగారావు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గొల్లపల్లిలోని దాడితల్లి కాలనీలో, సాయంత్రం గాంధీబొమ్మసెంటరులో గల 20వ వార్డులో టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాంబార్కి శరత్‌బాబు, సీనియర్ నాయకులు పువ్వల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో కొనసాగుతున్న చేరికలు

డెంకాడ: సింగవరం పంచాయతీ లెంకపేట గ్రామంలో 20 కుటుంబాలు మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు, మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పల్లె భాస్కరరావు సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వార్డు మెంబర్లు లెంక భాస్కరరావు, నడుపూరి రాజశేఖర్, నడుపూరి అప్పలనర్సమ్మ రౌతు పైడిరాజు, మహంతి శ్రీను, లెంక సత్యం బుగత గౌరినాయుడు తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు.

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని 13 వ వార్డుకు చెందిన కొంతమంది యువకులు వైసీపీ నాయకుల దగ్గరకి అమ్మవారి ఉత్సవం కోసం విరాళం అడిగితే పది వేల రూపాయలు ఇచ్చి వైసీపీ కండువాలు వేసేశారని వార్డు నాయకులు తెలిపారు. మంగళవారం ఉదయం గొల్లపల్లిలో టీడీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి సుజయ్‌కృష్ణంగారావు దగ్గరకు వారంతా వచ్చారు. మేమంతా ఎప్పుడూ తెలుగుదేశం వారమేనని వాపోయారు. వారందరికీ సుజయ్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రాజాం: మండలంలోని గురవాం గ్రామంలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు, కేంద్ర పరిస్థితులపై స్థానిక బీఎల్‌వోలతో ఎంపీడీవో ఆరా తీశారు.

ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రావాలి



ప్రచారంలో మాట్లాడుతున్న లలితకుమారి

కొత్తవలస: ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శృంగవరపుకోట నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు. మంగళవారం మండలంలోని జోడుమెరక, తమ్మన్న మెరక, అప్పన్నదొరపాలెం, ముమ్మనవానిపాలెం, రెల్లి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో తనకు, ఎంపీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు తిక్కాన చినదేముడు, ఇందుకూరి సుధారాణి, గొరపల్లి సుధారాణి, కోళ్ల వెంకటరమణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్

జామి: భీమసింగి గ్రామానికి చెందిన జామి వెంకటరావు అనే వలంటీర్ మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు కొత్తలి స్వామినాయుడు, కార్యదర్శి పైడి రాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కేప శ్రీనివాస్ అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామం నుంచి 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరిని కేప శ్రీనివాస్ ఆహ్వానించి పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. టీడీపీ జిల్లా కార్యదర్శి కొత్తలి సూర్యారావు తదితరులున్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయాలి

నెల్లిమర్ల: వైసీపీ ప్రభుత్వం అమల్లోనికి తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని టీడీపీ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ ధర్మరాజుకు వినతిపత్రం అందజేశారు. గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, పోతల రాజపన్న తదితరులు పాల్గొన్నారు. ● **బొండపల్లి:** ఏపీ భూయాజమాన్య హక్కు చట్టం ఆలోచనను ప్రభుత్వం విర మించుకోవాలని టీడీపీ మండల నాయకుడు కోరాడ కృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలో పలు గ్రామాల సర్పంచ్‌లు, రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ● **వేపాడ:** రైతుల భూములకు రక్షణ లేకుండా చేసే భూయాజమాన్యపు హక్కు చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని మండల టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. మండల కేంద్రం వేపాడలో రైతుల సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, పలువురు నాయకులు ఆందోళన చేపట్టారు. రైతులకు, ప్రజలకు నష్టం చేకూర్చే ఇటువంటి చట్టాలను వైసీపీ ప్రభుత్వం తీసుకురావడం ఘోరమన్నారు. దీనిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రైతులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ● **గజపతినగరం:** ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన భూయాజమాన్య హక్కు చట్టంలోని ప్రతిపాదనల దుష్పరిణామాలతో రైతులు తీవ్ర భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు అట్టాడ లక్ష్మునాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ జోగి నాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు.

గ్రామాల్లో అల్లూరి వర్ధంతి

బొబ్బిలి: మండలంలోని రాజచెరువులస గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమరసతా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ ధూపంవాసు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన అందించిన దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గ్రామపెద్దలు మండల రామారావు, రాయల పాపారావు, హనుమంతు లక్ష్మణ, బాలవికాస కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు. ● **కొత్తవలస:** గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కొత్తవలస తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేష్ అన్నారు. అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా కొత్తవలస తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి స్థానిక క్షత్రి సామాజిక వర్గం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి కాల్పుల్లో చనిపోయేవరకు అల్లూరి గిరిజనుల హక్కుల కోసమే పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో క్షత్రియ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

పైడిమాంబకు ప్రత్యేక పూజలు



విజయనగరం రూరల్, మే 7: పైడిమాంబ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం పైడిమాంబకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న అమ్మవారి వనంగుడిలో కూడా పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రెండో సారి ఓటు వేసేందుకు ప్రయత్నించిన ఉద్యోగి

● అధికారులకు ఫిర్యాదు చేసిన స్వతంత్ర అభ్యర్థి

నెల్లిమర్ల: నెల్లిమర్లలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో మూడో నెంబరు గదిలో మంగళవారం ఓ ఉద్యోగి రెండో సారి (డబుల్ ఎంట్రీ) ఓటు వేసేందుకు రావడంతో ఎన్నికల సిబ్బంది అడ్డుకున్నారు. వెంటనే ఆయన పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు. సదరు ఉద్యోగిపై చర్యలు చేపట్టాలని స్వతంత్ర అభ్యర్థి కె.జయేష్ సహాయ రిటర్నింగ్ అధికారి జె.రామారావుకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు ఫిర్యాదు పత్రాన్ని ఆయనకు మంగళవారం సాయంత్రం ఆ కేంద్రం వద్దనే అందజేశారు. ఈయనతో పాటు ఇదే విషయమై ఏజెంట్‌గా విధులు నిర్వర్తించిన ఎం.గోపి అనే వ్యక్తి కూడా మరో ఫిర్యాదును అందజేశారు. విచారణ చేసి సదరు వ్యక్తిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

జిల్లాలో 14.5 మిల్లీమీటర్ల వర్షం

విజయనగరం (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం కురిసిన వర్షానికి ప్రజ లు సేదతీరారు. గత మూడు నెలల నుంచి అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జిల్లా లో వర్షంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. గజపతినగరం, విజయనగరం, మెంటాడ, బొబ్బిలి, గుర్ల, బాడంగి, ఎస్.కోట, ఎల్.కోట, బొండపల్లి, భోగాపురం, దత్తి రాజేరు, తదితర మండలాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 14.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ● **గజపతినగరం:** మండలంలో మంగళవారం కురిసిన వర్షంతో ఉపశమనం కలిగింది. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈదురు గాలులకు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు నేలకు ఒరిగిపోయింది.